రైతులపై టియర్ గ్యాస్



చలో ఢిల్లీ పాదయాత్ర ఉద్రిక్తం
పలువురు రైతులకు గాయాలు
అంబాలాలో ఇంటర్నెట్ బంద్
› II


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 7.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 162 ‖ వెల (Price) రూ.6.50

సుబ్రహ్మణ్య షష్ఠి

శనివారం, సూర్యోదయం: 6-34, సూర్యాస్తమయం: 5-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి ఉదయం 11-07 వరకు. నక్షత్రం: ధనిష్ఠ సాయంత్రం 4-51 వరకు. వర్జ్యం: రాత్రి 11-49 నుంచి రాత్రి 1-22 వరకు. రాహుకాలం: ఉదయం 9-21 నుంచి ఉదయం 10-44 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-34 నుంచి ఉదయం 8-03 వరకు. అమృతకాలం: ఉదయం 6-38 నుంచి ఉదయం 8-12 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# రాజన్న కోడెలు కోతకు?!



దేవాదాయ మంత్రి జిల్లాలో వెలుగులోకి..

## 49 విక్రయించినట్టు నిర్ధారణ.. పోలీసుల కేసు నమోదు

వేములవాడలో పరిమితికి మించిన కోడెల సంఖ్య
సంరక్షణ కోసం రైతుకు రెండేసి ఇవ్వాలని నిబంధన
మంత్రి అనుచరుడికి ఏకంగా 60 కోడెల అప్పగింత
స్వయంగా సిఫారసు చేస్తూ మంత్రి సురేఖ లేఖ
కోడెలను అమ్ముకున్నట్టు అనుచరుడిపై ఫిర్యాదులు
గీసుగొండ పోలీస్‌స్టేషన్‌లో రాంబాబుపై కేసు
నీళ్లు నమిలిన ఈవో.. ఘటనపై అస్పష్ట వివరణ



'శివుడి వాహనం నందికి ప్రతిరూపంగా వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులు కట్టేస్తున్న కోడెలు కోతకు పోతున్నయా? వాటిని రైతులకు మాత్రమే.. అవీ రెండు చొప్పునే ఇవ్వాలన్న నిబంధన ఉన్నా.. కాంగ్రెస్ సర్కార్ ఉదాసీనత, అధికారుల నిర్లక్ష్యం, అక్రమాల కారణంగా కోల్లాగెలు వ్యాపారుల పాలవుతున్నాయా? గోశాలలో సంరక్షణ పేరిట వాటిని కబేళాలకు విక్రయిస్తూ సదరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారా?' అంటే 'అవును' అనే తాజా పరిణామాలు స్పష్టంచేస్తున్నాయి. ఇటీవల ఓ వ్యాపారి రాజన్న ఆలయం నుంచి 60 కోడెలను తీసుకెళ్లడం, అవి గోశాలకు కాకుండా కోతకు తరలిపోయాయని వరంగల్ జిల్లా గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడం, 60 కోడెల్లో 49 విక్రయించినట్టు పోలీసులు నిర్ధారించడం ఇందుకు బలం చేకూరుస్తున్నది. కాగా సదరు నిందితుడికి కోడెలు ఇవ్వాలని సాక్షాత్తూ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సిఫారసు చేసిన లేఖ బయటకు రావడం చర్చనీయాంశమైంది



కరీంనగర్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) /వేములవాడ :. దేశంలోనే ఎక్కడా లేని విధంగా వేములవాడలో కోడె మొక్కుల సంప్రదాయం ఉన్నది. కష్టనష్టాల్లోంచి బయటపడ్డా, కోరికలు తీరినా ముందుగా మొక్కుకున్న మేరకు భక్తులు రాజరాజేశ్వరుడికి కోడెలు సమర్పించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తున్నది. తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తమ ఇండ్ల నుంచి కోడెలాగెలను తెచ్చి రాజన్న సన్నిధిలో కట్టేసి వెళ్తుంటారు. ఆలయ అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ ఉదాసీనత వెరసి రాజన్న కోడెల ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఇందుకు గీసుగొండ పోలీసుస్టేషన్‌లో తాజాగా నమోదైన కేసే మరో ఉదాహరణగా నిలిచింది.

### బయట పడింది ఇలా..

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మనుగొండకు చెందిన మాదాసి రాంబాబు తాను శ్రీరాజేశ్వర సొసైటీ నడుపుతున్నానని, తనకు గోశాల ఉన్నదని, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని వేములవాడ గోశాలకు చెందిన కోడెలను తమకు కేటాయించేలా చూడాలని కోరుతూ పెట్టిన అర్జీపై స్వయంగా దేవాదాయ శాఖ మంత్రి › 11వ పేజీలో



# రైతులు అడుక్కుంటారా?

రైతుబంధు రాలేదని, రుణమాఫీ కాలేదని.. పొద్దస్తమానం అవే ప్రశ్నలా?
పథకాల కోసం అడుక్కునే బతుకు వద్దు
డబ్బులు వచ్చే వ్యవసాయం చేయాలి
మంత్రి తుమ్మల వివాదాస్పద వ్యాఖ్యలు

కోదాడ రూరల్, డిసెంబర్ 6 : సూర్యాపేట జిల్లా పర్యటనలో రైతులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నోరు పారేసుకున్నారు. డబ్బులు వచ్చే వ్యవసాయం చేయాలే తప్ప.. అడుక్కుతినే బతుకు వద్దంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రైతు భరోసా, రుణమాఫీపై అదిగో.. ఇదిగో.. అంటూ కాలం వెళ్లదీస్తూ అడ్డగోలుగా మాట్లాడడంపై రైతులు మండిపడుతున్నారు. కోదాడ మండలం కాపగల్లు గ్రామంలో రోడ్డు పనుల శంకుస్థాపనలో మంత్రులు ఉత్తమ్, పొన్నం, ఎమ్మెల్యే పద్మావతితో కలిసి తుమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. 'రైతులు డబ్బులు వచ్చే వ్యవసాయం చేయాలి. అంతేగానీ, పొద్దాక నాకు రైతు బంధు రాలేదు.. రైతు బీమా రాలేదు.. రుణమాఫీ కాలేదు.. అని అడుక్కుతినే బతుకు మనకు అవసరం లేదు. వ్యవసాయదారులది ఎప్పుడూ దానం చేసే గుణమే తప్ప, ఈ జాతికి అడుక్కునే అవసరాలు లేవు' అంటూ అడ్డగోలుగా మాట్లాడారు. మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై గ్రామ రైతుల భగ్గుమంటున్నారు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

మహబూబాబాద్‌లో దారుణం › 5





